


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 71 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా గురువారం 22 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 71 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : Dr. B.R. AMBEDKAR KONASEMA DIST THU 22 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,Thadepalligudem,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఉక్కు, పర్యాటకం, ఏఐ.. ఏపీకి పెట్టుబడుల ప్రవాహం..

### దావోస్ లో చంద్రబాబు విజయయాత్ర!

- దావోస్ లో సీఎం చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ కీలక భేటీ
- అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ఫిబ్రవరి 15 తర్వాత శంకుస్థాపన చేయాలని నిర్ణయం
- రాష్ట్రంలో హోటల్, పర్యాటక రంగంలో పెట్టుబడులపై తమారా లీజర్ సంస్థతో చర్చలు
- ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ముందుకు రావాలని కాలిబో సంస్థకు ఆహ్వానం




పెన్ పవర్ డెస్క్:ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులను ఆకర్షించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తలమునకలై ఉన్నారు. దావోస్ పర్యటన మూడో రోజున ఆయన ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలను తీసుకురావడమే లక్ష్యంగా జరిపిన ఈ చర్చలు ఫలవంతమయ్యాయి. ముఖ్యంగా ఉక్కు, పర్యాటకం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి కీలక రంగాల్లో పెట్టుబడులకు మార్గం సుగమం అయింది.

**అనకాపల్లి స్టీల్ ప్లాంట్ కు ముహూర్తం ఖరారు**

దావోస్ లోని ఏపీ లాంజ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, సీఈవో ఆదిత్య మిట్టల్ సమావేశమయ్యారు. ఈ కీలక భేటీలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ కూడా పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాలో అర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ సంస్థ నిర్మించ తలపెట్టిన భారీ ఉక్కు కర్మాగారం పురోగతిపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. తొలి దశలోనే దాదాపు రూ. 60 వేల కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి వివిధ దశల్లో ఉన్న అనుమతులు, భూసేకరణ వంటి అంశాలపై లక్ష్మీ మిట్టల్ సమక్షంలోనే సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 15వ తేదీలోగా

- మిగతా2లో

## మున్సి'పోల్స్' బరిలో మరో 3 పార్టీలు..!

### పోటీకి సై అంటున్న టీడీపీ, జనసేన, జాగృతి



- కామన్ సింబల్తో పోటీకి కవిత కసరత్తు
- పోటీకి సిద్ధమంటున్న తెలుగుదేశం పార్టీ
- బరిలోకి దిగనున్న జనసేన
- ఒంటరి పోరుకు గిరిగీసుకున్న బీజేపీ టీడీపీ-జనసేన కలిసి పోటీ చేస్తాయా?
- రాష్ట్రంలో మారనున్న రాజకీయ సమీకరణాలు

హైదరాబాద్:పెన్ పవర్ ఈ సారి మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. చాలా కాలంగా పోటీకి దూరంగా ఉన్న ఏపీ పార్టీలు తెలంగాణలోకి దూసుకొస్తున్నాయి. వీటికి కవిత పెట్టబోయే కొత్త పార్టీ తోడవుతోంది. అప్పటి వరకు పార్టీ గుర్తు ఫైనల్ కాకుంటే ఇక్కడ పెద్దగా ప్రచారం లేని పార్టీల కామన్ సింబల్పై తమ అనుకూలురను రంగంలోకి దించేందుకు మాజీ ఎమ్మెల్సీ కవిత సిద్ధమవుతున్నారు. ఈ మేరకు యువకులు, మహిళలకు అవకాశం కల్పిస్తామని, అవసరమైతే తాను కూడా వచ్చి ప్రచారం చేస్తానని ఆమె ప్రకటించారు. ఇదిలా ఉండగా 2018 ఎన్ని కల తర్వాత తెలంగాణలో పోటీ చేయని తెలుగుదేశం పార్టీ ఈ సారి

- మిగతా2లో



## ఐరోపా సరైన దిశలో వెళ్లడం లేదు

### దావోస్ వేదికగా డొనాల్డ్ ట్రంప్

- ఐరోపాలో వలసలపై నియంత్రణ లేదన్న ట్రంప్
- తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో సాగుతుందన్న ట్రంప్
- దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసినట్లు వెల్లడి

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు... నో పే!

- స్పీకర్ల మహాసభలో అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు
- 'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాలన్న అయ్యన్న
- సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:వైసీపీ ఎమ్మెల్యేలను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి హాజరు కాని ఎమ్మెల్యేలకు

- మిగతా2లో

## అమరావతికి చట్టబద్ధత... పార్లమెంట్ లో బిల్లుకు కేంద్రం సన్నాహాలు

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం
- హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో కీలక పరిణామం
- వివిధ మంత్రిత్వ శాఖల అభిప్రాయాలను సేకరిస్తున్న హోంశాఖ
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో సవరణకు సన్నాహాలు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకు సంబంధించిన బిల్లును రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ చర్యతో రాజధానిపై ఉన్న అనిశ్చితికి తెరపడనుంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగింది. 2024 జూన్ 2తో ఆ గడువు

- మిగతా2లో






## ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం

### దావోస్‌లో వ్యాపార దిగ్గజాలతో లోకేశ్ చర్చలు

- దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి లోకేశ్ బిజీబిజీ
- విశాఖలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు జెరోధాకు ప్రతిపాదన
- గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాలపై జపాన్ సంస్థ 'జెరా'తో కీలక చర్చలు
- విశాఖలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని స్కేల్ ఏఐకి ఆహ్వానం
- ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన గ్లోబల్ కంపెనీలు

- మిగతా2లో

## మాపై భారీగా పన్నులేయండి

### 400 మంది సంపన్నుల డిమాండ్



- టైమ్ టు విన్ పేరిట సంతకాలు చేసి బహిరంగ లేఖ విడుదల
- సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం పెరుగుతోందని ఆందోళన
- ప్రపంచంలో అసలు సిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కోరుకుంటున్నామని వెల్లడి

- మిగతా2లో

## ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీం కోర్టులో నిరాశ



- రెగ్యులర్ బెయిల్ కోసం సుప్రీంను ఆశ్రయించిన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప
- రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు
- ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచన

- మిగతా2లో

## రికార్డు స్థాయిలో రూపాయి పతనం

- డాలర్‌తో పోలిస్తే రికార్డు కనిష్ఠానికి పడిపోయిన రూపాయి
- ఒక దశలో 91.74 స్థాయికి చేరిన మారకం విలువ
- బంగారం, వెండి దిగుమతులు పెరగడం ఒక కారణం
- దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల తరలింపు ప్రభావం
- అంతర్జాతీయ వాణిజ్య యుద్ధ భయాలు కూడా పతనానికి మరో కారణం

- మిగతా2లో



# సదరు పట్టా దారులకు పాస్ పుస్తకాలు పంపిణీ



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 21:**కాట్రేనికోన మండలం దొంతికుర్రు గ్రామంలో రీ సర్వే అనంతరం ఖచ్చిత త్వం రాజముద్ర తో కూడినపట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్య క్రమం ద్వారా రైతుల భూ హక్కులను బలోపేతం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమా ర్ అన్నారు బుధవారం మండల పరిధిలోని దొంతికుర్రు గ్రామంలో రీ సర్వే అనంతరం రాజ ముద్ర తో కూడిన పట్టాల పంపిణీ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వం చేపట్టిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ భూ యజమా నులకు భావితరాల వారికి వివాదరహిత భూములను అందించేందుకు శ్రీరామరక్ష అన్నారు ఈ కార్యక్రమం రైతులలో నమ్మకాన్ని, పారదర్శకతను పెంచుతుం దన్నారు.పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశిస్తు న్నారు. రీసర్వే తప్పులను సరిచేసి, రాజముద్రతో కూడిన కొత్త పుస్తకాలు ఉచితంగా అందిస్తామని, రైతులు గ్రామసభలకు తప్పక హాజరుకోవాలని సూచించారు.రైతులకు భూసమస్యలు లేకుండా చేయడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్నారు. కొత్త పాస్ పుస్తకాలు సిద్ధం చేసి, ఈకేవైసీ పూర్తి చేసి క్యూఆర్ కోడ్‌లతో పారదర్శకతను నెలకొల్పుతున్నామని హామీ ఇచ్చారు రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో గ్రామసభల ద్వారా ప్రతి నెల మొదటి వారంలో పంపిణీ జరుగుతోంద న్నారు.తప్పులు సరిచేసి, భూ యాజమాన్ల కు ఉచితంగా చేస్తున్నామ న్నారు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సాంకేతి క సమస్యలు త్వరగా పరి ష్కరిస్తారన్నారు. అదే విధంగా రీసర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి, భూ యజమానుల హక్కులను మరింత పారదర్శకంగా, భద్రంగా నమోదు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముంద డుగు వేసిందన్నారు ఆర్డీవో కే మాధవి ప్రసంగిస్తూ ఈ కార్యక్రమంలో భాగంగా, రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు

రీసర్వే ద్వారా భూ సరిహద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు శాస్త్రీయంగా నమోదు చేయబడ్డాయన్నారు దీని వల్ల భూ వివాదాలకు తావు లేకుండా, రైతులకు తమ భూములపై సంపూర్ణ హక్కులు లభిస్తాయన్నారు అలాగే బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు పొంద డంలో ఈ పాస్ పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారురైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాల్లోని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు వాటిని రెవెన్యూ సిబ్బంది సరిదిద్దు ఇస్తార న్నారు. జిల్లా యంత్రాంగం రైతులకు పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమా న్ని సద్వినియోగం చేసు కుని, ప్రభుత్వంపై నమ్మ కంతో ముందుకు సాగా లన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రవి కిరణ్, ఎంపీడీవో రాజేశ్వరరావు సర్పంచి జి ఈశ్వరి మత్స్యకార సంఘం డైరెక్టర్ నాగిడి నాగేశ్వర రావు , ఆర్ ఐ. విశ్వనాథం, నడింపల్లి సుబ్బరాజు, చెల్లి సురేష్, ఆకాశం శ్రీనివాస్, డాక్టర్ రమణ, దంతులూరి సీతా రామ కృష్ణం రాజు, గోడి వెంకట్రావు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

## 202526కు రూ.1019 కోట్లు, 202627కు రూ.2712.65 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం





**కాకినాడ, పెన్ పవర్,జనవరి 21:**కాకినాడ జీఎంసీ బాలయోగి జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ బడ్జెట్, సాధారణ సర్వసభ్య, స్థాయి సంఘాల సమావేశం బుధవారం ఘనంగా జరిగింది.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,శాసన మండలి సభ్యులు కుడిపూడి సూర్య నారాయణ, పేరా బత్తుల రాజశేఖరం పాల్గొన్నారు. అలాగే జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ కూడా హాజరయ్యారు.సభకు తొలిసారిగా హాజరైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు ఈశ్వర రాజు వర్మ, డీసీఎంఎస్ చైర్మన్ పి.చంద్ర మౌళిలను జెడ్పీ చైర్మన్ వేణుగోపాల రావు సభకు పరిచయం చేశారు.జెడ్పీ ఉపాధ్యక్షులు బుర్రా అనుబాబు, మెరుగు పద్మలత, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల రెవిన్యూ అధికారులు జె.వెంకటరావు, టి.సీతారామమూర్తి, జిల్లా పరిషత్ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణరావు, వివిధ మండలాల జెడ్పిటీసీలు, ఎంపీపీలు, ఉమ్మడి జిల్లా స్థాయి శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ 202526 సంవత్సరానికి రూ.43 లక్షల మిగులుతో రూ.1019 కోట్ల సవరణ బడ్జెట్‌ను, 202627 సంవత్సరానికి రూ.45 లక్షల మిగులుతో రూ.2712 కోట్లు 65 లక్షల అంచనా బడ్జెట్‌ను సర్వసభ్య సమావేశం ఆమోదించింది.202526 సవరణ బడ్జెట్‌లోషెడ్యూల్ కులాల సంక్షేమానికి రూ.249 లక్షలు షెడ్యూల్ తెగల సంక్షేమానికి రూ.99 లక్షలు స్త్రీ, శిశు సంక్షేమానికి రూ.249 లక్షలు త్రాగునీటి సరఫరాకు రూ.199 లక్షలువిద్య, ఆరోగ్యం, వ్యవ సాయం, పశుసంవర్ధన, సాంఘిక సంక్షేమానికి రూ.165 లక్షలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.381 లక్షలు

నిధులు కేటాయించినట్లు అధికారులు వివరించారు.జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించినట్లు చైర్మన్ వేణుగోపాల రావు తెలిపారు.

# కవిగా సుబ్బారావు రాణించడం నియోజకవర్గానికి గర్వకారణం



**కొత్తపేట, పెన్ పవర్, జనవరి21;**కొత్తపేటకు చెందిన అధ్యాపకుడు, పాత్రికేయుడు, నటుడు, గాయకుడు డాక్టర్ వీవీవీఎస్ సుబ్బారావు జాతీయ స్థాయిలో కవిగా గుర్తింపు పొందడం నియోజకవర్గానికి గర్వకారణమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. 36 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీశ్రీ కళావేదిక నిర్వహించిన ఆన్‌లైన్ జాతీయ కవితా పోటీల్లో "పులితోలు కప్పుకున్న జంతువు" అంశంపై రచించిన కవితతో సుబ్బారావు టాప్ 20 విజేతగా నిలిచారు.

ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక అధినేత కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరి భూషణం, జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు నూక సంపత్‌కుమార్, జాతీయ సోషల్‌మీడియా కన్వీనర్ నల్ల భాగ్యలక్ష్మి సుబ్బారావును అభినందిస్తూ మెమొంటోను పంపించారు.ఇదే సంస్థ గతంలో నిర్వహించిన "తెలుగు కీర్తి కిరీటం ఎన్టీఆర్", "అపూర్వ బాల్యం" అంశాలపై టాప్ 10గా, "దగ్గరవుతున్న దూరాలు" అంశంపై టాప్ 20గా నిలిచిన సుబ్బారావు మరో జాతీయ కవితా పోటీలోనూ టాప్ 20 విజేతగా నిలవడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటు డీసీ వైస్ ప్రెసిడెంట్ మైగాపుల పుష్పావతి, గురవయ్య నాయుడు, బీజేపీ మండల అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు తదితరులు కవి సుబ్బారావును ఘనంగా అభినందించారు.

# నేను రిటైర్ అవ్వను..

# 2029లో మళ్లీ ఎమ్మెల్యేగా పోటీచేస్తా

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పష్టం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 21:** నేను రాజకీయాలకు రిటైర్మెంట్ ఇస్తానని చాలా మంది అనుకుంటున్నారని అయితే ఇటీవల జరిగిన కొన్ని రాజకీయ పరిణామాల వల్ల గతంలో తాను తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకుంటున్నానని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. బుధవారం జగ్గంపేటలో జరిగిన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడారు. ఇటీవల జరిగిన కొన్ని రాజకీయ పరిణామాల వల్ల తాను మళ్లీ 2029 శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీచేస్తానన్నారు. జగ్గంపేట నియోజకవర్గం నుంచి జ్యోతుల నవీన్ పోటీలో ఉంటారని తాను కాకినాడ జిల్లాలోని ఏదొక నియోజకవరం నుంచి పోటీ చేసి గెలిచితీరుతానని నెహ్రూ స్పష్టం చేశారు. నిజంగా రిటైర్ అవుదామనుకున్నా కానీ కొంతమందికి బుద్ధిచెప్పడానికి మళ్లీ బరిలో నిలుస్తానన్నారు. కొంతమంది రాజకీయాలు అంటే ఆటలు అనుకుంటున్నారని రాజకీయం అంటే ఆటలు కాదని ఇంట్లో కూర్చుని చప్పట్లు కొట్టించుకుని బాజాలు కొట్టించుకుంటే రాజకీయం అవ్వదని వాళ్లకి బుద్ధిచెప్పాలంటే నేను బరిలో ఉండాల్సిందేనని రాష్ట్ర ప్రజల్లో ఆ నమ్మకం తాను కలిగించుకున్నాని ఎమ్మెల్యే నెహ్రూ పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు ఎమ్మెల్యే నెహ్రూ 2029లో పోటీలో ఉండరని అనుకున్న కార్యకర్తలు, నాయకులు ఒక్కసారిగా ఆనందం వ్యక్తం చేస్తూ చప్పట్లు కొట్టి తమ అభిమానాన్ని చూపించారు.

# రైతుల భూములపై కన్నేస్తే సహించేది లేదు

### లిటిగేషన్ల పేరిట దోపిడీ
### భూ మాఫియా మాయాజాలంపై
### విరుచుకుపడ్డ బిక్కిన



**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 21 :** పెద్దాపురంలో ల్యాండ్ మాఫియా ఆగడాలు పెరిగిపోతున్నాయని భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు ఆరోపించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల తమ పార్టీకి చెందిన ఓ వ్యక్తి మ్యూటేషన్ కోసం పీజీఆర్ఎస్ లో ధరఖాస్తు చేసుకున్నారని, అయితే సంబంధిత వ్యక్తికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మ్యూటేషన్ ను రద్దు చేశారన్నారు. సొంత ఆస్తులకు రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు ఉన్నాసరే లిటిగేషన్ సృష్టించడమే ల్యాండ్ మాఫియా పనిగా పెట్టుకుందని, దీనికి తహసీల్దార్ కార్యాలయంలో కొంతమంది అధికారులు సహకరిస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యాలయంలో పనిచేసే కొంతమంది అధికారులు రైతులను టార్గెట్ చేసి వసూళ్లకు తెగబడుతున్నారని, సెటిల్ మెంట్ కు రాకపోతే భూమిని ఆన్ లైన్ నుంచి మాయం చేస్తామని బెదిరింపులకు దిగడం ఎంతవరకూ సమంజసమన్నారు. రైతులకు తెలియకుండా ల్యాండ్ మాఫియాకు మ్యూటేషన్ చేయడానికి తహసీల్దార్ కార్యాలయంలో ప్రయత్నాలు జరుగుతున్నాయని, మ్యూటేషన్ ప్రకటనను పట్టణ పరిధిలో ఉన్న 14 సచివాలయాల్లోని నోటీసు బోర్డులో ప్రదర్శించకుండా కేవలం ఒక సచివాలయంలో ప్రదర్శించడంపై రెవెన్యూ అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చినవారిని బయట సెటిల్ మెంట్ చేసుకోవాలని కొందరు అధికారులు ప్రోత్సహించడంపై అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం కోసం ఎవరూ వచ్చినా పార్టీలకు అతీతంగా న్యాయం చేయాలని ఆయన సూచించారు.

# హెడ్ కానిస్టేబుల్ కు ఏఎస్ఐ గా పదోన్నతి



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి 21**

గండేపల్లి పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ కు ఏ ఎస్ ఐ గా ప్రమోషన్ ఇస్తూ ఉత్తర్వులు జారీ అయినట్టు జగ్గంపేట సిఐ వైఆర్కే శ్రీనివాస్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గండేపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ సలీం కు ఏఎస్ఐ గా పదోన్నతులు లభించినట్లు తెలిపారు. వారు ఎస్ ఏ ఎస్ ఐ గా పదోన్నతులు పొందడం అభినందనీయం అన్నారు. పదోన్నతుల పొందిన సయ్యద్ సలీమ్లకు స్థానిక ఎస్సై శివ నాగబాబు తో పాటు పోలీస్ సిబ్బంది, పలువురు అభినందనలు తెలియజేశారు

# భేరి బాబ్జి కుటుంబాన్ని పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు.



**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 21:**కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో వైసిపి నాయకులు భేరి బాబ్జి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు బుధవారం పరామర్శించారు. ఇటీవల కాలంలో భేరి బాబ్జి తండ్రి భేరి జగ్గారావు అకాలమృతి చెందారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు బాబ్జి కుటుంబాన్ని పరామర్శించి తీవ్రప్రగాఢ సంతాపాన్నితెలియజేసారు. ఆయన వెంట వైసీపీ నాయకులు దోమాల గంగాధర్ కో ఆప్షన్ సభ్యులు మీకా, డి ఎస్ ఎన్ రాజు తదితరులు ఉనారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడానికి తనవంతు కృషి.

* ముదునూరి మురళీకృష్ణంరాజు.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జనవరి 21:** ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి తనవంతు కృషి చేస్తానని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.
ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో కుండలేశ్వరపు నూకరాజు ఇటీవల కాలంలో స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మురళీకృష్ణంరాజు బుధవారం నూకరాజు కుటుంబ సభ్యులు కుండలేశ్వరపు ఈశ్వరరావును పరామర్శించి, వారి కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని,సానుభూతి తెలియజేసి వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు, కుండలేశ్వరపు ఈశ్వరరావు,కుండలేశ్వరపు రమేష్,తుంపాల వీరబాబు,అల్లవరపు వెంకటేశ్వరావు,సుందరపల్లి సత్తిబాబు,నానిపల్లి వెంకన్న,కుండలేశ్వరపు కుటుంబ సభ్యులు,ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారుదు

# జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గొల్లపాలెం విద్యార్థిని సుష్మ ఎంపిక

* ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించనున్న గొల్లపాలెం విద్యార్థిని





**కాజులూరు, పెన్ పవర్, జనవరి 21:**కాజులూరు మండలం గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బుడితి సుష్మ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై గ్రామానికి,పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.డిసెంబర్ 11 నుంచి 13 వరకు పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో నిర్వహించిన ఎస్ జి.ఎఫ్.అండర్ 17 సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో సుష్మ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల హెడ్‌మాస్టర్ ఎస్.ఎస్.బి. సుశీల మణి తెలిపారు. ఈ ప్రతిభకు గుర్తింపుగా ఫిబ్రవరి 4 నుంచి 8 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్‌లో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించిందని పీడీ జి. సునీల్ కుమార్ వెల్లడించారు.సుష్మకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఇచ్చిన పీడీలు సునీల్, ఇమ్మాయేల్ రాజ్ పాత్ర ఎంతో కీలకమని గ్రామ పెద్దలు కొనియాడారు.క్రీడల్లో ప్రతిభ చూపుతూ చదువులోనూ ముందుండేలా సుష్మ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని ఉపాధ్యాయులు తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సుష్మను గ్రామ సర్పంచ్ పీ. ప్రసన్న మౌనిక, ఉపసర్పంచ్ తాడి భువనేశ్వరి వాసు రెడ్డి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముద్రే శివశంకర్, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ,నీటి సంఘం అధ్యక్షులు తాడి రామారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి,అంగర శ్రీను, తోట కృష్ణ,నున్న కాశీ విశ్వనాథ్,దీవెన మెడికల్స్ వెంకన్న బాబు,పలివెల రాజు, మాత నాగరాజు,చిన్నా డాక్టర్ పలువురు ఉపాధ్యాయులు గంగరాజు,ప్రసాద్, ప్రమీల,దుర్గా రత్నం హృదయ పూర్వకంగా అభినందించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగడం యువతకు ప్రేరణగా నిలుస్తుందని, సుష్మ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆకాంక్షించారు

# అమలాపురం ఏరియా ఆసుపత్రిలో అరుదైన చికిత్స....

**మహిళ కడుపులోని 4.5 కేజీల భారీ కంతి తొలగింపు.**



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 21:**ఏరియా ఆసుపత్రిలో అరుదైన చికిత్స చేసి మహిళ కడుపులోని 4.5 కేజీల భారీ కంతి తొలగించిన వైద్య బృందం. నిలకడగా మహిళా ఆరోగ్యం. ఏరియా ఆసుపత్రిలో అరుదైన చికిత్స చేసి మహిళ కడుపులోని 4.5 కేజీల భారీ కంతి తొలగించారు.
సూపరిండెండెంట్ డాక్టర్ శంకర్రావు, ఆర్ఎంవో డాక్టర్ అనూష నేతృత్వంలో విజయవంతంగా ఆపరేషన్ చేసి మహిళ కడుపులోని భారీ కంతిని తొలగించిన డాక్టర్ వీరభద్రుడు, డాక్టర్ మౌనిక, డాక్టర్ మధుకర్, డాక్టర్ సుధీర్ కుమార్ డాక్టర్ల బృందం, సహాయకులుగా స్టాఫ్ మురిసి, సిబ్బంది పాల్గొన్నారు

# రాష్ట్ర గవర్నర్ 'ఎట్ హోమ్' కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం

* సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవలకు గుర్తింపు



**రామచంద్రపురం, పెన్ పవర్, జనవరి 21 :**సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యంకు అరుదైన గౌరవం దక్కింది. రాబోయే జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర గవర్నర్ లోక్ భవన్‌లో సాయంత్రం 4.30 గంటలకు నిర్వహించనున్న "ఎట్ హోమ్" కార్యక్రమానికి ఆయనను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించారు. ఈ ఆహ్వాన పత్రాన్ని జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ద్వారా వాసంశెట్టి సత్యంకి అందజేశారు.
సమాజానికి విశేష సేవలు అందిస్తున్న వ్యక్తులు, సంస్థలను గుర్తించి గవర్నర్ "ఎట్ హోమ్" కార్యక్రమానికి ఆహ్వానించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఆ క్రమంలోనే సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ నిర్వహిస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఈ గౌరవం లభించిందని తెలిపారు.
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా జాబ్ మేళాలు నిర్వహించడం, మహిళా సాధికారత కోసం వృత్తి నైపుణ్య శిక్షణలు అందించి ఉపాధి కల్పించడం, నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకొని చదివించడం, వృద్ధులు మరియు వికలాంగులకు ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అలాగే ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఫౌండేషన్ విశేష సేవలు అందిస్తోంది.
ఈ నేపథ్యంలో గవర్నర్ "ఎట్ హోమ్" కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందుకోవడం ఫౌండేషన్‌కు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం ను కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వకంగా అభినందించారు.

# నేషనల్ హైవే 216జు అలైన్‌మెంట్‌ను మార్చాలి

కలెక్టరేట్ వద్ద బాధితుల నిరసన



**అమలాపురం/అంబాజీపేట, ఎన్ పవర్, జనవరి 21:**నేషనల్ హైవే 216జు నిర్మాణ అలైన్‌మెంట్ మార్పు వల్ల తమ ఇళ్లు, జీవనాధారమైన పంట పొలాలు కోల్పోతున్నామని, తక్షణమే అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరుతూ ఇందుపల్లి, నడిపూడి, పేరూరు గ్రామస్తులు జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ నిరసన చేపట్టారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్న బాధితులు, హైవే అలైన్‌మెంట్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ గోడును వెళ్లబోసుకున్నారు.పాత అలైన్‌మెంట్‌నే కొనసాగించాలి: 2021లో ఇచ్చిన అలైన్‌మెంట్ ప్రకారం హైవే నిర్మాణం చేపడితే ఎవరికీ నష్టం కలగదని, కానీ ప్రస్తుత మార్పు వల్ల ఇందుపల్లి గ్రామంలో అనేక కుటుంబాలు నిరాశ్రయులవు తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణం పేరుతో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న ఇళ్లను, సాగు భూములను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గ్రామస్తులు డి.ఆర్.ఓ కె. మాధవ్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే, ఈ అలైన్‌మెంట్ మార్పుపై తమ అభ్యంతరాలను తెలుపుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ కు కూడా వినతి పత్రం ఇచ్చారు. వీటితో పాటు వందలాది మంది బాధితులు వ్యక్తిగతంగా తమ అభ్యంతరాలను పోస్ట్ ద్వారా అధికారులకు పంపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, బాధితులైన మల్లులు పోలయ్య, చొల్లంగి అప్పాజీ, నాగిరెడ్డి తాతారావు, ఉరింక బుజ్జి, మోటూరి బాలాజీ, కుడుపూడి శ్రీనివాస్, ఏలేశ్వరుపు బుజ్జి, టి కె విశ్వనాథ్ తో పాటు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. తమ సమస్యను పరిష్కరించి 2021 అలైన్‌మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు భారీ అవినీతికి పాల్పడ్డారు...



ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ సంచలన వ్యాఖ్యలు....

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 21:** డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా: సంక్రాంతి సంబరాల ముసుగులో స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమలాపురంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలను ఒక్కొక్కటిగా బయట పెడతాను అన్నారు. సంక్రాంతి సంబరాల పేరిట నిధుల దుర్వినియోగం పై శ్వేతపత్రంవిడుదల చేయాలని బొమ్మి ఇజ్రాయల్ డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా సంక్రాంతి సంబరాల పేరుతో వసూలు చేసిన నిధులపై ఎమ్మెల్యే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. రైతులు, అధికారులు, కాంట్రాక్టర్లు, షాపింగ్ మాల్స్ నుండి బలవంతంగా వసూళ్లు చేశారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ప్రతి రైతు నుంచి ఎకరాకు రూ. 5 లక్షలు, చిరు వ్యాపారుల నుంచి రూ. 10 వేల చొప్పున వసూలు చేయడం దారుణమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. కోడిపందాలు, గుండాట బరుల నిర్వహణలో పోలీసులు బ్రోకర్లుగా మారిపోయారని, లక్షలాది రూపాయలు వసూలు చేసి ఎమ్మెల్యేకు అందజేస్తున్నారని మండిపడ్డారు.
అమలాపురం ఆర్డీవో భర్త కాంట్రాక్టర్‌గా మారి పనులు చేస్తుండటం వ్యవస్థ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. అలాగే, గత 18 ఏళ్లుగా ఇక్కడే తిష్టవేసిన ఇద్దరు పంచాయతీరాజ్ డీఈల అవినీతి బాగోతాన్ని మరో రెండు రోజుల్లో ఆధారాలతో సహా బయటపెడతానని హెచ్చరించారు.
ఎమ్మెల్యే ఆనందరావు ప్రజల కోసం కాకుండా స్వార్థ ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని, కోనసీమలో పంచాయతీ రాజ్ వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ తీవ్రంగా దుయ్యబట్టారు.

# తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో సబార్డినేట్ కమిటీ సమీక్షా సమావేశం

* జీఓల అమలుపై విస్తృత చర్చ అధ్యక్షత వహించిన ఎమ్మెల్సీ తోట




**రామచంద్రపురం, పెన్ పవర్, జనవరి 21:**తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో మెడికల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వుల (జీఓలు) అమలుపై సబార్డినేట్ లెగిస్లేషన్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ, దగ్గుబాటి వెంకట కృష్ణ రెడ్డి, భాను ప్రకాశ్, బండారు శ్రావణి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, అలాగే ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామ్‌భూపాల్ రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటు తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వరన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మెడికల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖకు సంబంధించిన జీఓ ఎం.ఎస్. నెం.127, జీఓ ఎం.ఎస్. నెం.311, జీఓ ఎం.ఎస్. నెం.85ల అమలు స్థితిగతులపై విస్తృతంగా చర్చ జరిగింది. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య శాఖ పథకాల పురోగతి, ఆసుపత్రుల్లో సౌకర్యాల అంశాలపై సమీక్ష నిర్వహించారు.సమావేశంలో కమిటీ సభ్యులు పలు సూచనలు, అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఈ జీఓల అమలును మరింత పటిష్టంగా చేపట్టాలని సూచించారు.ప్రభుత్వ విధానాలు క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలవ్వడం ద్వారానే ప్రజలకు పూర్తి ప్రయోజనం చేకూరుతుందని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు.

# ఆస్తి పన్నులు వెంటనే చెల్లించాలి

* డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 21:**202526 రెండో ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న నేపథ్యంలో నగర ప్రజలు తమకు సంబంధించిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థల పన్నులు వెంటనే చెల్లించాలని కాకినాడ నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మార్చి వరకు వేచి ఉండకుండా ఇప్పుడే పన్నులు చెల్లించి వడ్డీ భారాన్ని తప్పించుకోవాలని ఆయన సూచించారు.కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మున్సిపల్ రెవెన్యూ అధికారులు,వార్డు అడ్మిన్ కార్యదర్శులు,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లతో కలిసి పన్ను వసూలు ప్రగతిని డిప్యూటీ కమిషనర్ సమీక్షించారు. ఈ నెలాఖరు నాటికి బకాయిదారుల వద్ద నుంచి పన్ను వసూలు చేసేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా కే.శ్రీనివాస్ మాట్లాడుతూ, నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి కుళాయి పన్ను, ఖాళీ స్థల పన్ను, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు ప్రజలు సచివాలయాల్లో గానీ, నగర పాలక సంస్థ కార్యాలయంలో గానీ చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.బకాయిదారులు మార్చి వరకు వేచి ఉండకుండా వెంటనే పన్నులు చెల్లించాలని స్పష్టం చేశారు. ప్రజలకు సౌకర్యంగా పురమిత్ర యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా పన్ను చెల్లించే వెసులుబాటు ఉందని తెలిపారు.పన్నుల సకాల వసూలుతో నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులు కామారెడ్డి ప్రసాద్, దుర్గారావు,నిర్మల కుమారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు అయోధ్య రామయ్య, రమేష్,ప్రసాద్,అశోక్ కుమార్,జాన్ పాల్,ఏపీఎస్ఎస్ ప్రసాద్,భాగ్యలక్ష్మితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 13 మందిపై బైండోవర్ కేసు నమోదు

ఎస్సై శివ నాగబాబు



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 21:**13 మందిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామంలో శాంతిభద్రతలకు పాంగం కలిగించుచున్న పద ముగ్గురు వ్యక్తులను స్థానిక మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరపరచగా సత్ప్రవర్తన కొరకు బైండ్ అవర్ వేయడం జరిగిందన్నారు. మండలంలో ఎక్కడైనా శాంతి భద్రతలకు భంగం కలిగించిన ఎడల చట్టప్రకారం చర్యలు తీసుకున్న పడతాయని హెచ్చరించారు.

# క్రీడారంగానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

మంగళగిరి ప్రీమియర్ లీగ్ యువతకు క్రీడా వేదికగా నిలుస్తోంది

కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**రామచంద్రపురం/మంగళగిరి పెన్ పవర్, జనవరి 21:**
మంగళగిరిలో నిర్వహించిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ (ఎంపిఎల్) ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మొత్తం 128 జట్లు పాల్గొన్న ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ మంగళగిరి యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతగా నిలిచిన వల్లభనేని వెంకట్రావు యూత్ జట్టు, రన్నరప్‌గా నిలిచిన సీకే వారియర్స్ జట్టులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఫైనల్ సందర్భంగా మాజీ భారత క్రికెటర్ వెంకటపతి రాజు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ రవి నాయుడులతో కలిసి విజేతలు, రన్నరప్ జట్లకు బహుమతులు అందజేశారు.యువతలోని నైపుణ్యాన్ని గుర్తించి, వారు జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో గత నాలుగేళ్లుగా నారా లోకేష్ గారు మంగళగిరి ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించడం అభినంద నీయమని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా యువతలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మరిన్ని జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొని, క్రీడల రంగంలో మంగళగిరి యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత రాణించాలని మంత్రి సుభాష్ ఆకాంక్షించారు.



# 202526 సవరణ బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు





★ జెడ్పీ బడ్జెట్ సమావేశంలో సభ్యులు ఆమోదం

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 21:**
షెడ్యూల్ కులాల సంక్షేమానికి రూ.249 లక్షలు
షెడ్యూల్ తెగల సంక్షేమానికి రూ.99 లక్షలు
స్త్రీ, శిశు సంక్షేమానికి రూ.249 లక్షలు
త్రాగునీటి సరఫరాకు రూ.199 లక్షలు
విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పశు సంవర్ధక, సాంఘిక సంక్షేమానికి రూ.165 లక్షలు
అభివృద్ధి కార్యక్రమాలకు రూ.381 లక్షలు
చైర్మన్ వేణుగోపాల రావు ప్రతిపాదన మేరకు సర్వసభ్య సమావేశం ఈ బడ్జెట్‌లను ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం అజెండా అంశాలపై చర్చ జరగగా,జడ్పీటీసీ సభ్యులు గత 14 నెలలుగా తమ గౌరవ వేతనాలు చెల్లించలేదని, తమ నియోజకవర్గాల్లో చేపట్టిన పనులకు బిల్లులు మంజూరు కావడం లేదని, కొత్త పనులు ప్రారంభించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీఓలు ప్రోటోకాల్ పాటించడం లేదని కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై జడ్పీ సీఈఓ స్పందిస్తూ, గౌరవ వేతనాల చెల్లింపుల కోసం ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. సభ్యులు ప్రతిపాదించిన రూ.45 కోట్ల పనుల్లో 30 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని,వాటికి సంబంధించి రూ.10.50 కోట్లు నిధులు విడుదలయ్యాయని, మార్చి లోపు మిగిలిన చెల్లింపులు జరుగుతాయని చెప్పారు. ప్రారంభించని రూ.15 కోట్ల పనులు రద్దు చేసినట్లు వెల్లడించారు. ప్రోటోకాల్ ఉల్లంఘనపై లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చైర్మన్ స్పష్టం చేశారు.చర్చలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, డిసెంబర్ 2024 వరకు ఇసుక సీనరేజీ ద్వారా వచ్చిన రూ.19.48 కోట్లు జిల్లా పరిషత్ ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరాలని సూచించారు. స్టాంప్ డ్యూటీ సర్‌చార్జ్ రూపంలో కూడా జిల్లా పరిషత్‌కు బకాయిలు ఉన్నాయని చైర్మన్ తెలిపారు.ఎంఎల్సీ కుడిపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ, చమురుగ్యాస్ తవ్వకాలపై రాయల్టీ వసూలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా 10 ఏళ్లుగా సంస్థలు చెల్లించడం లేదని, సుమారు రూ.500 కోట్ల రాయల్టీ వసూలు చేసేందుకు జిల్లా పరిషత్ కేసు వేయాలని సూచించారు.జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, పురుషోత్తపట్నం సత్యసాయి త్రాగునీటి పంపింగ్ వ్యవస్థ నిర్లక్ష్యం కారణంగా 4 మండలాల్లోని 88 గ్రామాలకు నీటి సమస్య ఏర్పడిందని, వెంటనే పునరుద్ధరణ చేసి, తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ మాట్లాడుతూ, స్థానిక సంస్థలు వసూలు చేసిన రూ.48 కోట్ల గ్రంథాలయ సెస్‌ను వెంటనే జమ చేయాలని కోరారు. డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి చెరువులకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రమాద మరణాలు నివారించాలని సూచించారు. జడ్పీ టీసీలు జల్ జీవన్ మిషన్ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలని, ప్రకృతి వైపరీత్యాల నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని, రహదారుల మరమ్మతులు చేపట్టాలని, అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలని,రమణయ్యపేట కాలువపై ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు.సభ ఫలప్రదంగా సాగేందుకు సహకరించిన సభ్యులకు చైర్మన్ వేణుగోపాలరావు ధన్యవాదాలు తెలిపారు. సభ్యులు సూచించిన అంశాలపై సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఆయా స్థాయి సంఘాల చైర్‌పర్సన్ల అధ్యక్షతన జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాల్లో కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల రెవెన్యూ అధికారులు జె. వెంకటరావు, టి. సీతారామమూర్తి, జడ్పీ సీఈఓ వీవీవీఎస్ లక్ష్మణరావు, అలాగే ఉమ్మడి తూర్పుగోదావరి నాలుగు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సీహెచ్సీ సిబ్బందికి సంక్రాంతి బహుమతులు



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 21:** జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలోని సిబ్బందికి ముగ్గులు, ఇతర పోటీలు నిర్వహించి సందడి చేశారు. బుధవారం ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సిబ్బంది అందరి పేర్లు రాసి ఒక బౌల్ లో వేసి చీటి తీసిన వారికి ఒకరికి ఒకరు బహుమతులు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పైస్థాయి, కింద స్థాయి ఉద్యోగుల్లో పరస్పర అనుబంధాలు మెరుగుపడతాయని సీహెచ్సీ సూపరిండెంట్ డాక్టర్ ప్రణీత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో రేపే సామూహిక అక్షరభ్యాసం

**గండేపల్లి, పెన్ పవర్, జనవరి ,21**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ: స్వస్తి శ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సరం మాఘ మాసం శుద్ధ పంచమి రేపు శుక్రవారం అనగా ది. 23.01.2026 వసంత పంచమి (సరస్వతీ దేవి జన్మదినోత్సవం) సందర్భంగా ఆదిత్య విశ్వవిద్యాలయం సూరంపాలెం లో కొలువై యున్న "శ్రీ జ్ఞాన సరస్వతి దేవి" ఆలయ ప్రాంగణంలో "సామూహిక అక్షరాభ్యాసాలు" నిర్వహించబడును.కార్యక్రమ వివరాలు ఉదయం 6.30 గం॥ నుండి 7.30 గంటల వరకు అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు.8.00 గం॥ నుండి 11.00 గంటల వరకు సామూహిక అక్షరాభ్యాసాలు ప్రసాద వితరణ సా .6.30 గంటకు 7.00 సామూహిక కుంకుమార్చన, అమ్మవారి సహస్రనామార్చన, నీరాజన మంత్రపుష్పము, ప్రసాద వితరణ కావున యావన్మంది భక్తులు ఈ సదావకాశం వినియోగించుకుని మీ పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం తో సరస్వతి దేవి కృపాకటాక్షం కలగాలని కోరుతున్నాము వివరములకు పెండ్యాల చక్రవర్తి 7731886664 సంప్రదించాలని కోరారు.

## ఆటల పోటీల ద్వారా పరస్పర అనుబంధం పెరుగుతుంది



సిహెచ్ సి సూపర్డెంట్ ప్రణీత్

**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 21:**ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా పై స్థాయి ఉద్యోగులతో క్రింద స్థాయి ఉద్యోగులకు పరస్పర అనుబంధం పెరుగుతుందని స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ ప్రణీత్ అభిప్రాయం వ్యక్తం చేశారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా బుధవారం స్థానిక సిహెచ్ లో ఉద్యోగులతో ముగ్గుల పోటీలతో పాటు ఇతర పోటీలు నిర్వహించి సందడి చేశారు. ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అందరికీ పేర్లు రాసి ఒక బౌల్లో వేసి చీటీ తీసినవారికి ఒకరికి ఒకరు బహుమతులు ఇచ్చుపుచ్చుకున్నారు. ఈ సంబరాలలో ఆసుపత్రి వైద్యాధికారులతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పండగ 2.0 త్వరితగతిన పూర్తి చేయాలి

★ ఎంపీడీవో కర్రీ హరికృష్ణ సత్య రెడ్డి




**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 21:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పల్లె పండుగ 2.0 కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ఎంపీడీవో కర్రీ హరికృష్ణ సత్య రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశం మాట్లాడుతూ పల్లె పండగ పనులు పూర్తి చేసి పేమెంట్లు ఆన్లైన్ చేయాలని అలాగే ఉపాధి హామీ పథకం పనులు 2024-25 సంవత్సరాల సంబంధించి సామాజిక తనిఖీ బృందం విచ్చేసి ఉన్నారు కనుక ఆయా గ్రామాలలో సంబంధిత అధికారులు సంబంధిత రికార్డులు అందజేసి వారికి సహకరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డిప్యూటీ ఎంపీడీవో మరియు పంచాయతీ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాగుపై రైతులకు అవగాహన



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 21:**మండలం చిరతపూడి గ్రామం
ఆత్మా సౌజన్యం తో "సాగులో నానో యూరియా, నానో డిఏపి వినియోగం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో
గ్రామ సర్పంచ్ కోట బేబీ రాణి పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె. ధర్మ ప్రసాద్ మాట్లాడుతూ
నానో యూరియా నానో డిఏపి పై అవగాహన కల్పించారు. , నానో యూరియా, డీఏపీ,
వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు అవగాహన కల్పించారు.
రైతులందరూ దాళ్వా వరి ఈ పంట నమోదు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో అంబాజీపేట మండలం వైస్ ఎం.పి.పి. నేతల నాగరాజు, రైతులు అయ్యగారి సూరిబాబు, మాజీ సర్పంచ్ సురెళ్ళ వెంకటేశ్వరరావు, బొడ్డు రాంబాబు
సానబోయిన అర్జునరావు, సూరిశెట్టి వెంకటేశ్వరరావు,
దారపురెడ్డి శ్రీనివాసరావు, సూరిశెట్టి సుబ్బారావు,
సొసైటీ సిఈఓ పెచ్చెట్టి నారాయణ మూర్తి, వ్యవసాయ విస్తరణ అధికారి పి.జాబేజ్ శ్రాస్త్రి, వ్యవసాయ సహాయకులు బి. లలితా రాణి. పలువురు రైతులు పాల్గొన్నారు.

## అంకం షణ్ముఖశ్రీ జోనల్ స్థాయికి ఎంపిక



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 21:**కె. పెదపూడి ఎం.పి.పి.పి. స్కూల్ లో రెండవ తరగతి చదువుతున్న చిరంజీవి అంకం షణ్ముఖశ్రీ లీప్ వరల్డ్ స్పిల్ బి టెస్ట్ జిల్లా స్థాయిలో విజయం సాధించి జోనల్ స్థాయికి ఎంపిక అయ్యినట్లు తెలిపారు. 22 జనవరి 2026 ఉన్న కాకినాడలో జోనల్ స్థాయి పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా షణ్ముఖశ్రీ ని మండల విద్యాశాఖ అధికారి కె వెంకటేశ్వరరావు, ఎం ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. ఉమా శంకర కుమార్, పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ ఏ. సునీత లు అభినందించారు.

# నలుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 21 :** జగ్గంపేట శ్రీరామ్ నగర్ లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో బుధవారం జగ్గంపేట ఎస్సై టీ రఘునాధరావు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5060 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేశారు. జగ్గంపేట మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## పోతుల వీరబాబు కుటుంబ సభ్యులను పరామర్శించిన తుమ్మలపల్లి



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 21:** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన పోతుల వీరబాబు ఇటీవలే స్వర్గస్తులయ్యారు. బుధవారం వారి స్వగృహం లో నిర్వహించిన దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగ్గంపేట జనసేనపార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ . ఈ కార్యక్రమంలో మల్లేపల్లి జనసేన నాయకులు బత్తుల వెంకటరమణ, , రామకుర్తి బ్రాహ్మాజీ, రామకుర్తి నరసింహం మాదారపు వీరబాబు, గంధం శ్రీను, అడబాల వీరబాబు మల్లేపల్లి జనసైనికులు పాల్గొన్నారు

# ఏసురాజును పరామర్శించిన జగ్గిరెడ్డి.

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 21;**ఆలమూరు మండల సాక్షి న్యూస్ పేపర్ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్ నామాల ఏసురాజును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి బుధవారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఏసురాజుకు ప్రమాదవశాత్తు కాలు విరిగి చికిత్స అనంతరం ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపద్యంలో ఏసురాజును మండల వైఎస్ఆర్సీపి ముఖ్య నాయకులతో కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సోదరుడు ఏసురాజు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## జగ్గంపేట హెడ్ కానిస్టేబుల్ కు ఏఎస్ఐగా పదోన్నతి

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 21:** జగ్గంపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న బర్రె మాణిక్యం ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన మాణిక్యంకి జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు, సిబ్బంది అభినందనలు తెలిపారు.




# ఈ నారిలకు రెండో రోజు శిక్షణ

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 21**: జగ్గంపేట మండల సమాఖ్య భవనం వద్ద బుధవారం రెండోవ రోజు ఈ నారిలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీపీఎంలు అశోక్ భరత్, రాయ్ లు పాల్గొని మహిళ సమాఖ్య సభ్యులు సామాజిక మూలధనాన్ని పెంపొందించుకోవాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. మహిళ సమాఖ్య సంఘాల్లో 10 వ తరగతి చదువుకున్న సభ్యులను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జగ్గంపేట ఏపీఎం ఉమామహేశ్వరరావు తెలిపారు. శిక్షణ తీసుకున్న వారికి నెలలో 10 రోజులు వరకు పని కల్పించి రోజుకు రూ. 300 ఇవ్వడం జరుగుతుందన్నారు.

# వరుపుల కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుంది: ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 21**: వరుపుల తమ్మయ్య బాబు కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్తిపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీ తరపున వరుపుల తమ్మయ్య బాబు పోటీ చేశారు. అయితే ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. ఈ మేరకు ఎమ్మెల్యే శ్రీనివాస్ తమ్మయ్య బాబు కుటుంబాన్ని పరామర్శించేందుకు బుధవారం లింగంపర్తి గ్రామానికి విచ్చేశారు. తమ్మయ్య బాబు సతీమణి దుర్గ వేణి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. తమయ్యబాబు కుమారుడు వరుపుల సాయికిరణ్ తో కలిసి తమ్మయ్య బాబు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్య కార్యకర్తకు సైతం అండగా నిలిచే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, తమ్మయ్య బాబు కుటుంబానికి కచ్చితంగా అండగా నిలుస్తారు అని హామీ ఇచ్చారు. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ లతో కలిసి తమ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి రమేష్ బాబు కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు విధిగా పంట నమోదు చేయించుకోవాలి

- పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏఓ, నాగం సుధామాధురి.




**కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 21:** రైతులు విధిగా పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగంసుధా మాధురి తెలియజేశారు. మండల కేంద్రమైన కిర్లంపూడిలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరినాట్లు వేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పంట పండించే ప్రతి రైతు పంట నమోదు విధిగా చేయించుకోవాలని, ఈసారి పంట నమోదు చేసే ముందు చేసిన తరువాత ఎస్ ఎం ఎస్ వస్తున్నాయని రైతులకు వివరించారు. ఎ పి ఎఫ్ ఆర్ లో భాగంగా ప్రతి రైతుకు విశిష్ట సంఖ్యను క్రియేట్ చేసామని, ఇంకా ఎవరైనా నమోదుబచేయించుకోని రైతులు ఎవరైనా ఉంటే తప్పనిసరిగా రైతు సేవా కేంద్రంలో చేయించుకోవాలని రైతులకు సూచించారు.

# సాక్షి స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి- తాడి భువనేశ్వరీదేవి



**కాజులూరు, పెన్ పవర్, జనవరి 21:**
సాక్షి యాజమాన్యం అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని వైఎస్సార్సీపీ మండల మహిళా విభాగనేత, గొల్లపాలెం ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరీదేవి అన్నారు. బుధ వారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న 96 మంది విద్యార్థులకు సాక్షి స్టడీ మెటీరియల్‌ను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్ఎస్‌బీ సుశీలమణి, ఉపాధ్యాయులు జి. సునీల్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ అంగర కృష్ణగౌడ్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముర్రే శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరీదేవి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో "నాడునేడు" పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పడడంతో పాటు ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు ధీటుగా పురోగతి సాధించాయని అన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు మరింత సౌలభ్యం కల్పించేందుకు సాక్షియాజమాన్యం నిపుణులచే స్టడీ మెటీరియల్‌ను రూపొందించి అందజేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కోనసీమ తిరుమల వాడపల్లిలో రికార్డు స్థాయి హుండీ ఆదాయం






- 34 రోజుల్లో రూ.2.05 కోట్లకు పైగా సమకూర్చిన భక్తుల కానుకలు
- నగదు, బంగారం, వెండి, విదేశీ కరెన్సీతో కళకళలాడిన హుండీ లెక్కింపు

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 21**:కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ లెక్కింపులో ఆలయానికి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.
గత 34 రోజుల కాలానికి గాను మొత్తం రూ.2,05,51,004/- హుండీ ఆదాయం లభించినట్లు తెలిపారు. ఇందులో
శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రధాన ఆలయం మరియు శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల ద్వారా రూ.1,46,07,768/- నగదు,అన్నప్రసాదం హుండీల ద్వారా రూ.59,43,236/- నగదు వచ్చినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా భక్తులు సమర్పించిన కానుకలుగా 26 గ్రాముల బంగారం, 1 కిలో 200 గ్రాముల వెండి, అలాగే 14 దేశాలకు చెందిన 87 విదేశీ కరెన్సీ నోట్లు హుండీలలో లభించాయి.ఈ హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని ద్రాక్షారామ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఏ.వి. దుర్గా భవాని పర్యవేక్షించారు. తనిఖీదారుగా ఎస్.టి.పి.టి. శ్రీనివాస్ (రాజమండ్రి), అలాగే ఎం. సత్యనారాయణ, ఈఓ గ్రేడ్(వెలిచేరు గ్రూపు దేవాలయం) పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పెండెం భవాని, చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, సిస్ల సూర్య కుటుంబరావు, మసకపల్లి త్రిమూర్తులు హాజరయ్యారు. అర్చకస్వాములు, వేదపండితులు, గ్రామస్థులు, శ్రీవారి సేవకులు, పత్రికా ప్రతినిధులు, పోలీసులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు. హుండీ లెక్కింపుకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (లక్ష్మి పోలవరం), కెనరా బ్యాంక్ (రావులపాలెం) అధికారుల సహకారం అందించారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) కార్యనిర్వహణాధికారి & డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు మాట్లాడుతూ, భక్తుల అపార విశ్వాసం మరియు సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా చేపడుతున్నామని తెలిపారు.



# ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంతంగా పరీక్షలు డీఆర్వో వెంకటరావు



**కాకినాడ, పెన్ పవర్,జనవరి 21:**రానున్న ఫిబ్రవరి మార్చి నెలలలో జరగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, పబ్లిక్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు అధికారులను ఆదేశించారు.బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఫిబ్రవరి మార్చి నెలలలో జరగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, పబ్లిక్ పరీక్షల నిర్వహణపై డీఆర్వో వెంకటరావు అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) వి. కేశవరావు, రెవెన్యూ, పోలీస్, విద్యుత్తు, వైద్య ఆరోగ్యం, ప్రజారవాణా, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం, భద్రతా ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు, తపాలా సేవలు, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ, ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు, ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.కాకినాడ జిల్లా వ్యాప్తంగా ప్రాక్టికల్ పరీక్షలకు
జనరల్ 15,712 మంది
ఒకేషనల్ 2,509 మంది
మొత్తం 18,221 మంది విద్యార్థుల కోసం 117 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.థియరీ పరీక్షలకు
జనరల్ 40,381 మంది
ఒకేషనల్ 2,509 మంది
మొత్తం 43,217 మంది విద్యార్థుల కోసం 58 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పోలీస్ శాఖ ద్వారా పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రపరచడంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పోలీస్, తపాలా శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన వైద్య సహాయం అందుబాటులో ఉండేలా వైద్య శాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ప్రతి అధికారి తమ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని డీఆర్వో వెంకటరావు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, వైద్య ఆరోగ్యం, విద్యా, జిల్లా పంచాయితీ, కాకినాడ హెడ్ పోస్ట్ ఆఫీస్ అధికారులు, జిల్లా పరీక్షల కమిటీ (డీఈసీ) సభ్యులు జె. రాంబాబు, వి. శ్రీనివాసరావు, డి.వి.కె. వర్మతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు వరి కంకుల ధాన్యం కుచ్చు బహుకరణ



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి 21**:ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల కాట్రేనికోన మండలం దొంతికుర్రు గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, భూముల విషయంలో సరిహద్దు తగాదాలు తలెత్తకుండా ప్రభుత్వం స్వయంగా రీసర్వే నిర్వహించి, స్పష్టమైన హద్దులతో కూడిన భూమి రికార్డులను సిద్ధం చేసి రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ రీసర్వే ఆధారంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు అందించడం వల్ల భూ వివాదాలకు చెక్ పడడంతో పాటు రైతులకు భద్రత, పారదర్శకత లభిస్తుందని అన్నారు. కలెక్టర్ స్వయంగా పలు మంది రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనతో దొంతికుర్రు గ్రామ రైతుల్లో ఆనందం వ్యక్తమైంది.కార్యక్రమం కు విచ్చేసిన కలెక్టర్ మహేష్ కుమార్ కు రైతులకు చేస్తున్న సేవలకు గుర్తుగా వరి కంకులు తో చేసిన ధాన్యం కుచ్చు ను,పీచు తో చేసిన వినాయకుని ప్రతిమను కాట్రేనికోన మండలానికి చెందిన పాత్రికేయులు బహుకరించారు.కార్యక్రమం లో జేడీ, బ్రహ్మాజీ, సురేష్, రవి, నాని బాబు, బషీర్ శివ తదితరులు ఉన్నారు.


# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి విభాగాల సమన్వయంతో చర్యలు

- నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ




**కాకినాడ పెన్ పవర్, జనవరి 21:**కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పీజీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించేందుకు ఆయా విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని నగరపాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆదేశించారు.బుధ వారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ సమీక్ష సమావేశంలో ఆయన కార్పొరేషన్‌లోని వివిధ విభాగాల అధిపతులతో కలిసి ఫిర్యాదుల పరిష్కార స్థితిగతులను సమీక్షించారు.పీజీఆర్ఎస్ ద్వారా నమోదైన ఫిర్యాదులను అధికారులు సమన్వయం చేసుకుని,నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ నిర్వహించే క్షేత్రస్థాయి పర్యటనల్లో ప్రజలకు అందుతున్న త్రాగునీటి సరఫరా నాణ్యతను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా అన్న క్యాంటీన్‌లను రోజూ సందర్శించి, అక్కడ అందుతున్న భోజనం నాణ్యతతో పాటు మౌలిక సదుపాయాలపై కూడా పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.
పారిశుధ్య నిర్వహణపై నిరంతర నిఘా కొనసాగిస్తామని,నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సంబంధిత విభాగాలు మరింత బాధ్యతతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. వెంకట్రావు,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కనకారావు,మాచా రావు,వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, అకౌంటెంట్ రామశాస్త్రి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులుగా జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకారం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 21:** ఫిబ్రవరి 1న కాకినాడలో జరిగే జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట టిడిపి కార్యాలయంలో బుధవారం జగ్గంపేట మండల అధ్యక్షులు జీను మణిబాబు అధ్యక్షతన జరిగిన జగ్గంపేట నియోజకవర్గం టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా ఫిబ్రవరి ఒకటో తేదీన కాకినాడలో నవీన్ ప్రమాణస్వీకారం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జగ్గంపేట నుండి వేలాది మోటార్ సైకిల్, కార్లు బస్సుల్లో ర్యాలీగా వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఐదు సంవత్సరాల తర్వాత రాజకీయాలలో నేను రిటైర్ అవుదాం అనుకున్నాను కానీ రిటైర్ అవ్వనని జగ్గంపేట నియోజకవర్గం నుండి నవీన్ పోటీ చేస్తాడు నేను ఏదో ఒక నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తాను అని అన్నారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నన్ను జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి నియమితులు కావడానికి నియోజవర్గం కార్యకర్తలు అందరూ ఐవిఆర్ సర్వేలో సహకరించాలని జిల్లా వ్యాప్తంగా అందరూ సహకరించారని కొన్ని అదృశ్య శక్తులు నన్ను అడ్డుకోవడానికి చూసిన మీ అందరి సహకారంతో నేను మళ్ళీ ఈ పదవి చేపట్టానని మన నియోజకవర్గం జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ భవాని ప్రసాద్**

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 21;**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ కె.భవాని ప్రసాద్ అన్నారు. మండలంలోని నర్సిపూడి, మోదుకూరులలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు స్థానిక వెటర్నరీ ఏడి డాక్టర్ ఎల్.అనిత ఆధ్వర్యంలో స్థానిక నేతల సౌజన్యంతో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 31 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ శిబిరాలు నిర్వహించనున్నారన్నారు. పాడి రైతులు, సన్నజీవాల కాపరులు తమ జీవాల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ రెండు గ్రామాల శిబిరాలలో సుమారు 130 పశువుల వరకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పాడి రైతులకు పలు సలహాలు సూచనలు అందజేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దునే స్వామి నాయుడు, సొసైటీ చైర్మన్ రాయుడు వెంకటస్వామి(బాబ్జి), కూటమి నేత ఉండమట్ల బాలాజీ, పశు వైద్యాధికారులు డాక్టర్ భాను ప్రసాదరావు, డాక్టర్ వినోద్ కుమార్, రైతులు పాల్గొన్నారు.




03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## తూర్పు కాపు ఓబీసీ సర్టిఫికెట్లకు మార్గదర్శకాలు విడుదల.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 21**: సుదీర్ఘకాలంగా స్థానిక తూర్పు కాపు/గాజుల కాపు కులస్తులకు ఓబీసీ సర్టిఫికెట్లను ఇవ్వడానికి మండల రెవెన్యూ అధికారులు నిరాకరించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం జారీ చేసే నోటిఫికేషన్లలో తూర్పు కాపు యువతకు ఉద్యోగ రిజర్వేషన్లు పోయాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా తూర్పు కాపులు న్యాయం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించారు. ప్రభుత్వాలు మారడం రిజర్వేషన్స్ సౌకర్యాలు కలగకపోడం షరా మామూలే అయిపోయింది. ఈ నేపథ్యంలో తూర్పు కాపు విద్యా వైజ్ఞానిక అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో న్యాయస్థానాల్లో సుదీర్ఘ పోరాటం చేసశారు. చిట్ట చివరకు నేడు తూర్పు కాపు / గాజుల కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ ప్రాతినిధ్యం తో కుల ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధిచిన ప్రభుత్వం జారీచేసిన జీవోను ఏలేశ్వరం మండల తాహశీల్దార్ కె కుసరాజుకు సంఘ నాయకులు వినతి పత్రంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు తో పాటు స్థానిక నాయకులు శిడగం వెంకటేశ్వరరావు , పైల సుభాష్ చంద్రబోస్, అలమండ చలమయ్య, సుంకర రాంబాబు, బంక కోదండరాం, బంక రాజు , కోరాడ ప్రసాద్, పైల విజయ్, తురోతు శ్రీనివాస్, దనేడు చిన్న, శిడగం రామకృష్ణ, రెడ్డి రాజా, దత్తి రామకృష్ణ, బూర్ల సత్తిబాబు, సామంతుల తమ్మా రావు తదితర నాయకులు, సంఘస్తులు పాల్గొన్నారు.

## వైసిపి బలోపేతానికి సమన్వయంతో కలిసి పనిచేయాలి.

-ముదునూరి మురళీకృష్ణంరాజు.





**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్,జనవరి 21:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో కలిసి పని చేయాలని నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం ఇరగవరం,అత్తిలి మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశాలు తణుకు నియోజకవర్గం వర్గం ఇంచార్జ్, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు, పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర విజయభాస్కరరెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వైసిపి బలోపేతానికి కృషి చేయడమే కాకుండా,రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవలసిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు.

ఈ సందర్భంగా ఆయా మండలాల అనుబంధ కమిటీలను ఏర్పాటు చేశారు. ఆయా సమావేశాల్లో మండల అధ్యక్షులు, జడ్పిటిసిలు,ఎంపీపీలు,ఎంపీటీసీలు,సర్పంచులు,వివిధ హోదాలో ఉన్న కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేపు సామూహిక అక్షరాభ్యాసాలు

**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 21 :** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో గల తమ పాఠశాలలో ఈనెల 23 వ తేదీన సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నట్లు అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ జి.వి.వి.వీర్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన బాల, బాలికలకు ఉచితంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులకు ఈ మూడు నెలలు ప్లేవే పద్ధతిలో ఉచిత విద్యా బోధన అందించనున్నట్లు తెలిపారు. చదువుల తల్లి సరస్వతీ దేవి ఆశీస్సులతో చిన్నారులు విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా ఉచితంగా పూజా సామాగ్రి,




పలక, బలపం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# 15వ ఆర్ధిక సంఘం నిధులు..మార్గదర్శకాలు

★ పక్కదారి పట్టకుండా ప్రభుత్వం చర్యలు

**ఏలూరు జనవరి 21 పెన్‌పవర్ :** గ్రామ పంచాయితీలకు విడుదలైన 15వ ఆర్ధిక సంఘం నిధుల ఖర్చుపై పంచాయితీ రాజ్‌శాఖ కమీషనర్ మార్గదర్శకాలను జారీ చేశారు.మరో మూడు నెలల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగియనుంది.ఈ నేపథ్యంలో ఇటీవల విడుదలైన దారి మళ్లించేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది.దీని కట్టడి కోసం నిభంధనలు విడుదల చేసింది.

జనవరిలో ప్రత్యేక గ్రామ సభలు :

గ్రామాల్లో పారిశుధ్య పనులపై ఏటా జనవరి 2న గ్రామ సభలు నిర్వహిస్తారు. గ్రామాల్లో శాస్త్రీయ విధానంలో ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలు అమలు చేయడం ద్వారా పారిశుధ్యాన్ని మెరుగు పరచేందుకు డిసెంబర్ 26 నుంచి ప్రత్యేక కార్యక్రమం చేపట్టి ఇది జనవరి 4వ తేదీ వరకు కొనసాగింది.5న నిర్వహించిన గ్రామాల్లో గ్రామ చెత్తరహిత గ్రామాలుగా ప్రకటించాలని భావించారు.

ఇవీ కార్యక్రమాలు :

జనవరి 4 వరకు రోజూ గ్రామాల్లో రహదారులు,ఇతర పరిసరాల్లో పేరుకుపోతున్న చెత్త కుప్పలను తొలగించాలి.చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల్లో తడి,పొడి,చెత్తను వేర్వేరుగా వేయాలి.ఎక్కడైనా ఈ కేంద్రాలు లేకుంటే జనవరి 4లొపుకచ్చితంగా ప్రారంభించాలి.చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను,పంచాయితీ -రైతుల భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలి.ఎల్లప్పుడూ చెత్తనిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి రెడ్ స్పాట్‌లుగా గుర్తించాలి.

నిధుల ఖర్చు ఇలా :

రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న పనులకు మాత్రమే ఇటీవల విడుదలైన ఖర్చు చేయాలి.గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తకుప్పలు




తొలగించేందుకు.డిసెంబర్ నెల వరకు గ్రీన్ అంబాసిడర్ లకు ఉన్న వేతన బకాయిలు చెల్లించాలని,విద్యుత్ బకాయిలు,వీధిదీపాల బిల్లుల చెల్లింపుకోసం వాడోచ్చు.పంచాయితీలో తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ ఖర్చులు చెల్లింపు.మండల పరిషత్ పరిధిలోని లింక్ రహదారులు,చేతిపంపుల నిర్వహణ,మండల పరిషత్ పరిధిలోని లింక్ రహదారులు,చేతిపంపుల నిర్వహణ,సిపిడబ్ల్యూ తాగునీటి పథకాలు,విద్యుత్ బిల్లుల చెల్లింపు,లింక్ రహదారుల అభివృద్ధికి నిధులు వెచ్చించవచ్చు.

ఉన్నతాదికారుల పర్యవేక్షణ :

ఇటీవల విడుదల చేసిన15వ ఆర్ధిక సంఘం నిధుల ఖర్చుపై మండల స్దాయిలో ఎంపిడివోలు పంచాయితీ బిల్లులను నిరంతరం పర్యవేక్షించాలి.రోజువారి పంచాయితీల వారీగా చేపట్టిన పనులు ఆన్‌లైన్‌లో పోందుపరచిన బిల్లులను పర్యవేక్షించాలి.నిభంధనలకు విరుద్దంగా ఉన్నట్లు గుర్తిస్తే తక్షణం నిలుపుదల చేయాలి.గతంలో ఖర్చు చేసిన ఏ పనికి బిల్లులు పెట్టేందుకు అనుమతులు లేవు.

## తనపై జరిగే దుష్ప్రచారంపై తన అభిమానులు స్పందించవద్దు

★ బిజెపి పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా
★ సైనికుడిలా పని చేస్తా
★ హిందూ ధర్మ పరిరక్షణతో పాటు
★ సామాజిక సేవలు అందిస్తున్నా
★ మీడియా సమావేశంలో విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 21**:బిజెపి పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా

క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా పార్టీ అధిష్టానం నిర్ణయాలు మేరకు కష్టపడి పని చేస్తానని విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. అదే విధంగా హిందూ ధర్మ పరిరక్షణతో పాటు, మత సామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల వారికి సామాజిక సేవలు అందిస్తానని తెలిపారు. స్థానిక మంజీరా హోటల్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తాను గోకవరం కేంద్రంగా రంపచోడవరం ,జగ్గంపేట ,రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో హిందూ ఆలయాల, ధార్మిక సంస్థల అభివృద్ధికి ఆర్థికంగా చేయూతను అందిస్తున్నానని తెలిపారు. హిందూ ఆధ్యాత్మిక సేవలతో పాటు క్రైస్తవ, ముస్లింలకు సేవలందిస్తున్నానన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ మూడు నియోజకవర్గాల్లో మహిళలకు రెండు కిలోల బంగారంతో వరలక్ష్మీ రూపులు అందజేశానని, గోకవరం దుర్గా ఆలయానికి కిరీటం చేయించానని, కోరుకొండ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి వేలదాయిధం కోసం బంగారం కొనుగోలు చేశానని, దళిత , గిరిజన , మైనారిటీ, పేదలు, బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా బియ్యం బస్తాలు ఉచితంగా పంపిణీ వంటి సుమారు 18 రకాల సేవలు అందిస్తున్నానన్నారు. శిధిలాలయాలు, హిందూ దేవాలయాల్లో అభివృద్ధి పనులు నిమిత్తం లక్షలాది రూపాయలు విరాళాలు అందజేస్తున్ననన్నారు.అన్ని వర్గాల ప్రజల్లోనూ, మహిళల్లోనూ, బిజెపి పార్టీలోనూ తనకు విశేష ఆదరణ పెరిగిందన్నారు. ప్రజల్లో తనకు వస్తున్న ఆదరాభిమానాలను చూసి తట్టుకోలేని కొంతమంది వ్యక్తులు, తనపై అసత్యాలతో దుష్ప్రచారం చేస్తున్నారని వీటిపై తన అభిమానులు స్పందించ వద్దని కంబాల విజ్ఞప్తి చేశారు. అయితే తాను దుష్ప్రచారం చేసే వ్యక్తుల వివరాలు చెప్పలేనని, వారితో తనకు ప్రాణహాని లేదన్నారు.

బిజెపిలోనే కొనసాగుతా ... పార్టీ అధిష్టాన నిర్ణయాలే శిరోధార్యం...

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్న బిజెపి పార్టీ అంటే తనకు ఇష్టమని, పార్టీ కి ఇబ్బంది లేకుండా ఉండేందుకు రామసేన పేరుతో తాను సొంత సంస్థను స్థాపించి ఆ మేరకు పని చేస్తున్నానన్నారు. తనకు పార్టీలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి నాయకులతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. తనకు పదవి కాంక్ష లేదని, ప్రజాసేవ ముఖ్యమని, అయితే పార్టీ బాధ్యతలు అప్పజెప్పితే పదవి కి సిద్ధమన్నారు. ఈ రెండేళ్లలో 30 వేల మందితో బిజెపికి సభ్యత్వాలు నమోదు చేయించానని, వచ్చే రెండేళ్లలో దేశవ్యాప్తంగా కోటిన్నర సభ్యత్వాలు పూర్తి చేసి మోడీ యాప్ లోకి వెళ్తానని స్పష్టం చేశారు. నూతనంగా జాతీయ అధ్యక్షుడుగా నియమితులైన నితిన్ నితిన్ నబీన్ కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో నాగ రమేషు, నాగ వీరాంజలి, బత్తుల నానాజీ, ఉంగరాల వీరరత్నం రాయపాటి సత్తిబాబు , దాసరి ధర్మరాజు, వరసాల గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు సంధిపూడి కాలనీ సమస్యకు పరిష్కారం

★ కాలనీలో కొత్తగా విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు





**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 21;**దశాబ్దాల కాలంగా విద్యుత్ సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆలమూరు మండలం సందిపూడి కాలనీవాసులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ కాలనీలో విద్యుత్ లైన్లు లేక కాలనీలో నివాసం ఉంటున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతూ అనేకసార్లు అధికారులు పాలకులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లభించేది కాదు. అయితే ఇటీవల కాలంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ట్రాన్స్కో డిప్యూటీ ఇంజనీర్ శ్రీధర్ లకు స్థానిక కూటమి నాయకులు తోట భవానీ వెంకటేశ్వర్లు, దొడ్డ సుబ్బారావు,నల్లా వెంకన్న వారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడంతో వారు స్పందించి కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు కాలనీలో కొత్తగా ట్రాన్స్ఫర్ ను మంజూరు చేయడం జరిగింది. ఈ ట్రాన్స్ఫర్ ను బుధవారం మండపేట ట్రాన్స్కో డిప్యూటీ ఇంజనీర్ శ్రీధర్ సమక్షంలో కూటమి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. కాలనీకి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడంలో విశేష కృషి చేసిన డిప్యూటీ ఇంజనీర్ శ్రీధర్ను కాలనీ వాసులు, నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు సోలార్ యూనిట్ ఏర్పాటు రాయితీలు కల్పిస్తున్నట్లు వాటిని సద్వినియోగం చేసుకుని సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని డిప్యూటీ ఇంజనీర్ శ్రీధర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సూరపురెడ్డి పట్టాభి రామయ్య, వాసా కాశి, పామర్తి ఆంజనేయులు, విద్యుత్ శాఖ అధికారులు ఏఈ,ఎల్ ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ రికార్డులు కచ్చితత్వంగా నిర్వహించాలి



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 21;**ఉపాధి హామీ చట్టానికి సంబంధించి ఏడు రికార్డులు కచ్చితత్వంగా నిర్వహించాలని ఎంపిడివో ఎ.రాజు ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మండల స్త్రీ శక్తి భవనంలో బుధవారం ఆయన ఫీల్డ్ అసిస్టెంట్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జాబ్ కార్డుల దరఖాస్తు, రిజిస్ట్రేషన్, ఉద్యోగ, పనులు వంటి వాటిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీటిలో కొన్ని ఆన్‌లైన్‌లోను, మరికొన్ని మాన్యువల్‌గా తయారు చేసుకోవాలన్నారు. ఎంపిడివో మాట్లాడుతూ ఏడు ప్రధాన రికార్డులు ఉపాధి హామీ చట్టం కింద గ్రామ పంచాయతీలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అందులో ఒకటి జాబ్ కార్డుల దరఖాస్తు, రిజిస్ట్రేషన్, జారీ వివరాలు, రెండు గ్రామీణ కుటుంబాలకు ఇచ్చిన ఉద్యోగాల వివరాలు, మూడవది పనిచేసిన రోజులు, పని స్థలం వివరాలు, నాలుగవది పనికి సంబంధించిన మెటీరియల్ ఖర్చులు అన్నారు. ఐదవది కూలీలకు చెల్లించిన వేతనాల వివరాలు అన్నారు. ఆరవది సామాజిక ఆడిట్ కోసం రికార్డులు పారదర్శకంగా ఉండాలన్నారు. ఏడవది వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారాల వివరాలు కచ్చితత్వంగా నమోదు చేసుకోవాలన్నారు. వృత్తిలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. 2024 25 ఏడాదిలో జరిగిన పనులపై ఉపాధి హామీ సామాజిక తనిఖీలో తప్పులు దొర్లినట్లు వెల్లడైందన్నారు. అయినా ఉపాధి హామీ యంత్రాంగంలో మార్పు రాకపోవడాన్ని, కొందరు గైర్హాజరు అవ్వడాన్ని ఆయన తప్పుబపట్టారు. తరువాత జరగబోయే రివ్యూ మీటింగ్ కి అన్ని రికార్డులు తయారు చేసి ప్రతీ ఒక్కరు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపిఓ అరుణకుమారి, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ ప్రకాష్, ఫీల్డ్ అసిస్టెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో రెండో స్థానానికి పడిపోయిన కోహ్లీ... నెంబర్ వన్ ఎవరంటే...!

- ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకులు విడుదల
- అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్న న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్
- భారత్‌తో సిరీస్‌లో మిచెల్ అద్భుత ప్రదర్శన
- మూడు వన్డేల సిరీస్‌లో 352 పరుగులతో సత్తా చాటిన కివీస్ ఆల్ రౌండర్
- మిచెల్ ఖాతాలో 845 పాయింట్లు, కోహ్లీ ఖాతాలో 795 పాయింట్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో తన అగ్రస్థానాన్ని కోల్పోయాడు. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ డారిల్ మిచెల్ అద్భుత ప్రదర్శనతో అతడిని వెనక్కి నెట్టి నెంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఈ మార్పు చోటుచేసుకుంది.
ఇటీవల భారత్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో డారిల్ మిచెల్ అసాధారణ ఫామ్‌తో చెలరేగాడు. ఈ సిరీస్‌లో ఏకంగా 352 పరుగులు సాధించాడు. ఇందులో రెండు శతకాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నిర్ణయాత్మక మూడో వన్డేలో మిచెల్ 137 పరుగులతో రాణించి జట్టుకు చారిత్రక సిరీస్ విజయాన్ని అందించాడు. ఇదే మ్యాచ్‌లో కోహ్లీ కూడా శతకం (124) బాదినప్పటికీ, మిచెల్ ఇన్నింగ్స్ ముందు అది సరిపోలేదు. సిరీస్ ఆసాంతం చూపిన ఈ నిలకడైన ప్రదర్శన అతడి ర్యాంకింగ్‌ను అమాంతం పెంచింది.
తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, డారిల్ మిచెల్ 845 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, విరాట్ కోహ్లీ 795 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. వీరి తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ఇబ్రహీం జద్రాన్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. గతేడాది నవంబర్‌లో కేవలం మూడు రోజులు మాత్రమే నెంబర్ 1 స్థానంలో ఉన్న మిచెల్, ఇప్పుడు మరోసారి ఆ ర్యాంకును దక్కించుకోవడం విశేషం.

# ఐపీఎల్ 2026 షెడ్యూల్‌పై ఎన్నికల ప్రభావం.. వేదికలపై ఫ్రాంచైజీల మల్లగుల్లాలు

- రాష్ట్రాల ఎన్నికల కారణంగా ఐపీఎల్ 2026 షెడ్యూల్ విడుదలలో జాప్యం
- ఎన్నికల తేదీలు ఖరారయ్యాకే షెడ్యూల్ ప్రకటిస్తామన్న బీసీసీఐ
- ఆర్‌సీబీ, రాజస్థాన్ రాయల్స్ హోం గ్రౌండ్స్‌పై వీడని సందిగ్ధత
- వారం రోజుల్లో వేదికలు ఖరారు చేయాలని ఫ్రాంచైజీలకు ఆదేశం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ షెడ్యూల్ విడుదలలో జాప్యం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించే వరకు వేచి చూడాలని బీసీసీఐ నిర్ణయించింది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఫ్రాంచైజీలు తమ హోం గ్రౌండ్స్ విషయంలో ఇంకా స్పష్టత ఇవ్వకపోవడం కూడా ఈ ఆలస్యానికి మరో కారణంగా తెలుస్తోంది.అసోం, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల తేదీలు ఖరారైన తర్వాతే వాటికి ఇబ్బంది కలగకుండా ఐపీఎల్ షెడ్యూల్‌ను రూపొందించాలని బీసీసీఐ భావిస్తోంది. "ఎన్నికల తేదీల ప్రకటన కోసం ఎదురుచూస్తున్నాం. అవి ఖరారయ్యాక, మ్యాచ్‌లకు, పోలింగ్‌కు అడ్డంకులు లేకుండా షెడ్యూల్ తయారు చేస్తాం" అని బీసీసీఐ వర్గాలు ఐఏఎన్ఎస్‌కు తెలిపాయి.

**ఆర్‌సీబీ, ఆర్‌ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై గందరగోళం**

మరోవైపు ఆర్‌సీబీ, ఆర్‌ఆర్ ఫ్రాంచైజీల హోం గ్రౌండ్స్‌పై నెలకొన్న గందరగోళం కూడా షెడ్యూల్‌పై ప్రభావం చూపుతోంది. గతేడాది ఐపీఎల్ 2025 విజయోత్సవాల సమయంలో చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించడంతో అక్కడ మ్యాచ్‌ల నిర్వహణను నిలిపివేశారు. ఇటీవల కొన్ని షరతులతో కూడిన అనుమతులు లభించినప్పటికీ, ఆర్‌సీబీ తమ హోం మ్యాచ్‌లన్నీ బెంగళూరులోనే ఆడుతుందా? లేక కొన్ని మ్యాచ్‌లను రాయ్‌పూర్‌కు తరలిస్తుందా? అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.
ఇక, రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ (ఆర్‌సీఏ)లో నెలకొన్న పరిపాలనా సమస్యల కారణంగా జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియం లభ్యతపై సందేహాలున్నాయి. ఈ క్రమంలో పుణే వంటి బ్యాకప్ వేదికను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐ ఇప్పటికే రాజస్థాన్ ఫ్రాంచైజీకి సూచించింది. ఈ రెండు ఫ్రాంచైజీలు తమ హోం వేదికలను వారం రోజుల్లో ఖరారు చేయాలని బీసీసీఐ ఆదేశించినట్లు సమాచారం. ఈ రెండు అంశాలు తేలిన తర్వాతే ఐపీఎల్-2026 పూర్తి షెడ్యూల్‌పై స్పష్టత రానుంది.

# అన్ని వరల్డ్ కప్‌లు ఆడాను.. ఇంట్లో కూర్చొని టోర్నీ చూడడం కొత్తగా అనిపిస్తుంది: రోహిత్ శర్మ




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా దిగ్గజ క్రికెటర్ రోహిత్ శర్మకు ఎవరికీ లేని ఒక ప్రత్యేక రికార్డ్ ఉంది. అదేంటో కాదు ఇప్పటివరకు జరిగిన అన్ని టీ20 వరల్డ్ కప్ టోర్నీలు హిట్ మ్యాన్ ఆడేశాడు. 2007లో తొలిసారి మొదలైన టీ20 వరల్డ్ కప్ లో రోహిత్ ప్లేయర్ గా ఉన్నాడు. తొలిసారి జరిగిన ఈ పొట్టి ప్రపంచ కప్ ను ఇండియా సొంతం చేసుకుంది. అప్పటి నుంచి వరుసగా రోహిత్ టీ20 వరల్డ్ కప్ మిస్ కాకుండా ఆడాడు. ఓవరాల్ గా జరిగిన 9 టీ20 వరల్డ్ కప్ హిట్ మ్యాన్ ఆడి ఈ ఫార్మాట్ లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు.
2026 టీ20 వరల్డ్ కప్ ఇండియాలోనే జరగనుంది. తొలిసారి రోహిత్ శర్మ లేకుండా ఇండియా టీ20 వరల్డ్ కప్ ఆడుతుంది. ఈ భావన తనకు చాలా కొత్తగా ఉందని హిట్ మ్యాన్ తెలిపాడు.. రోహిత్ శర్మ మాట్లాడుతూ.. " ఈ సారి జరగబోయే టీ20 వరల్డ్ కప్ ను మేము ఇంట్లో కూర్చొని చూడడం చాలా కొత్తగా అనిపిస్తుంది. ఈ టోర్నీ ప్రారంభమైన తర్వాత ప్రతి వరల్డ్ కప్ నేను ఆడాను. తొలిసారి జట్టులో లేకపోవడం చాలా భిన్నంగా అనిపిస్తుంది. జట్టు టీ20 మ్యాచ్ లు ఆడుతున్నప్పుడు నేను జట్టులో మిస్ అవుతున్నాననే ఫీలింగ్ ఉండదు. కానీ వరల్డ్ కప్ లాంటి టోర్నీలో లేకపోతే మిస్ అవుతున్నా అనే ఫీలింగ్ కలుగుతుంది. ఇది నాకు కొత్త అనుభూతి. వరల్డ్ కప్ కోసం అందరిలాగే నేను ఎదురు చూస్తున్నాను". అని జియో హాట్ స్టార్ తో రోహిత్ శర్మ తెలిపాడు. 2026 వరల్డ్ కప్ కు 18 రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. మరోసారి ఇండియా, పాకిస్థాన్ ఒకే గ్రూప్ లో ఉండడంతో ఫ్యాన్స్ కు ఫుల్ మీల్స్ పక్కా. అంచనాలకు తగ్గట్టుగా ఆడితే భారత జట్టు టైటిల్ నిలబెట్టుకోవచ్చు. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.



నిధి అగర్వాల్ చిక్ ప్రీ-డ్రేప్డ్ లుక్

# సాయిపల్లవి పై అమీర్ ఖాన్ ప్రత్యేక దృష్టి





డ్యాన్సర్ గా, కొరియోగ్రాఫర్ గా కెరీర్ ప్రారంభించిన సాయిపల్లవి ఇప్పుడు భారతదేశపు ఐకాన్ స్టార్ గా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తోంది. అద్భుత నటిగా, పాన్ ఇండియన్ స్టార్ గా సాయిపల్లవి నిరూపిస్తోంది. టాలీవుడ్ కోలీవుడ్ మాలీవుడ్ సహా హిందీ చిత్రసీమలో ఇప్పుడు సాయిపల్లవి ప్రతిభ గురించిన చర్చ సాగుతోంది. బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ అంతటి వాడే సాయిపల్లవిపై ప్రశంసలు కురిపించారంటే అర్థం చేసుకోవాలి.అంత పెద్ద స్థాయికి ఎదిగిన ప్రతిభావంతురాలు సాయిపల్లవిని చూసి దక్షిణాది గర్వించాల్సిన సమయం వచ్చింది. మొదటి సినిమా -ప్రేమమ్-తోనే నిరూపించిన సాయిపల్లవి నేడు మోస్ట్ వాంటెడ్ స్టార్లలో ఒకరిగా ఎదిగిన తీరు ఆసక్తిని కలిగిస్తుంది. భారతీయ సినీపరిశ్రమల్లోని అగ్ర హీరోల సరసన సాయిపల్లవి నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా చిత్రాల్లో నటించే అవకాశం అందుకుంటోంది. అక్కడ రణబీర్ కపూర్ లాంటి పెద్ద హీరో సరసన రామాయణం లాంటి క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలో నటిస్తోంది. ఈ చిత్రానికి నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు అమీర్ ఖాన్ నిర్మాతగా, అతడి కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా రూపొందుతున్న -ఏక్ దిన్- అనే ప్రేమకథా చిత్రంలోను సాయిపల్లవి నటిస్తోంది.ఇది ఒక స్వచ్ఛమైన రొమాంటిక్ ఫిల్మ్. చాలా క్లాసిక్ రొమాన్స్ జానర్. ప్రేక్షకుడిగా నాకు భావోద్వేగాలతో కూడిన ప్రేమకథలంటే పిచ్చి. ఇది అచ్చం అలాంటి మ్యాజికల్ లవ్ స్టోరీ.. అని తెలిపారు. ఈ కథను మొదటిసారి విన్నప్పుడే తాను దానికి ఫిదా అయ్యానని, అందుకే తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్నానని తెలిపారు.ఈ సినిమాతో హిందీలో అరంగేట్రం చేస్తున్న సాయి పల్లవిని ఆమిర్ ఆకాశానికెత్తారు. మేం సాయి పల్లవిని ఎంపిక చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉన్నాము. తను అద్భుతమైన నటి.. ఈ సినిమాలో తన నటనతో ప్రాణం పోసింది! అని కొనియాడారు. తన కుమారుడు జునైద్ గురించి మాట్లాడుతూ.. జునైద్ కూడా చాలా బాగా నటించాడు. అతను నా కొడుకు కాబట్టి నేను ఎక్కువగా మాట్లాడకూడదు.. కానీ ఇద్దరూ కలిసి తెరపై మ్యాజిక్ చేశారు! అని చెప్పారు.-ఏక్ దిన్- చిత్రం 2016 నాటి పాపులర్ థాయ్ చిత్రం -వన్ డే-కి అధికారిక రీమేక్ అని సమాచారం. ఈ సినిమా 1 మే 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. టీజర్‌లో చూపించినట్లుగా జపాన్ వంటి మంచు ప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. జునైద్ - సాయి పల్లవిల మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులకు ఒక ఫీల్ గుడ్ అనుభూతిని ఇస్తుందని టీజర్ స్పష్టం చేస్తోంది.



రాయల్ బ్లూ మ్యాక్సీ డ్రెస్‌లో అషు రెడ్డి తాజా ఫోటో

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 4-79, Revenue Colony, Tammireddy Palem, Kottapeta Editor : Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A3664 , e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965